తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
13 ఆగస్టు 2025
పేజీలు : 08





- మూడు రోజులు బయటకు రావొద్దని హైడ్రా సూచన
- స్కూళ్లకు రెండు రోజుల హాఫ్ డే సెలవులు
- ట్రాఫిక్ సమస్యల నివారణకు పోలీసుల సలహా

# రెయిన్ అలర్ట్

## స్కూళ్లకు సెలవులు, ప్రజలకు హైడ్రా హెచ్చరికలు

**హైదరాబాద్, (జనంసాక్షి):**
హైదరాబాద్ నగరంలో ఆగస్టు 13, 14 తేదీల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లకు బుధ, గురువారాల్లో హాఫ్ డే సెలవులు ప్రకటించారు. విద్యార్థుల భద్రత కోసం స్కూళ్లు మధ్యాహ్నం నికల్లా మూసివేయాలని విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశించారు. హనుమకొండ, వరంగల్, జనగామ, యాదాద్రి భువనగిరి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఈ జిల్లాల స్కూళ్లకు రెండు రోజుల సెలవులు వర్తిస్తాయని ప్రభుత్వం తెలిపింది. హైడ్రా అధికారులు ఆగస్టు 13 నుంచి 15 వరకు మూడు రోజులు 10 నుంచి 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, మేడ్చల్, సైబరాబాద్ పరిధిలోనూ వర్షాలు కురుస్తాయని తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని, ముంపు ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలను నివారించాలని సోషల్ మీడియా ద్వారా సూచించారు.

అత్యవసర సహాయం కోసం 040-29560521, 90001 13667, 91541 70992 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని కోరారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించి, వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల నగరంలో వర్షాల వల్ల రోడ్లపై వరద, లోతట్టు ప్రాంతాల్లో నీటి నిల్వ, ట్రాఫిక్ ఇబ్బందులు తీవ్రమవుతున్నాయి.

రాగల నాలుగు రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉండటంతో, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కంపెనీలకు సూచనలు జారీ చేశారు. ఉద్యోగులకు మధ్యాహ్నం 3 గంటల నుంచి ఎర్లీ లాగ్‌అవుట్, సాయంత్రం షిఫ్ట్‌లకు వర్క్ ఫ్రమ్ హోమ్ సౌకర్యం కల్పించాలని, దీంతో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని తెలిపారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- గచ్చిబౌలి డివిజన్‌లో సిసి రోడ్లు, వరద నీటి కాల్వల నిర్మాణం
- ప్రజల సంక్షేమం, మౌలిక వసతులపై ప్రాధాన్యం
- ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో అభివృద్ధి లక్ష్యం

**శేరిలింగంపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి):** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ తెలిపారు. గచ్చిబౌలి డివిజన్‌లోని వివిధ కాలనీలలో 5.42 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సిసి రోడ్లు, వరద నీటి కాల్వల నిర్మాణ పనులకు ఆయన డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. గుల్ మోహర్ కాలనీ, లక్ష్మీ విహార్ ఫేస్ 1, నల్లగండ్ల హుడా కాలనీ, డైమండ్ హైట్స్, టీఎన్జీవోస్ కాలనీ, నానక్ రామ్ గూడ, రాయదుర్గంలోని అర్బన్ స్కై పనాకే అపార్ట్‌మెంట్ నుండి నాలా వరకు, ఖాజాగుడ కాలనీలలో ఈ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, నియోజకవర్గంలోని అన్ని కాలనీల అభివృద్ధి తన ధ్యేయమని, ఈ పనుల ద్వారా గుల్ మోహర్ పార్క్, లక్ష్మీ విహార్ వంటి కాలనీ వాసులకు సౌకర్యాలు మెరుగవుతాయని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తామని, నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1650 కోట్ల నిధులను మంజూరు చేశారని, ఆయన మార్గదర్శకత్వంలో, రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపడానికి కృషి చేస్తామని గాంధీ హామీ ఇచ్చారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన రవాణా సౌకర్యాల కోసం త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మెరుగైన జీవన వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని గాంధీ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, అసోసియేషన్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



## చందానగర్ ఖజానా జ్యువెలరీలో చోరీకి దుండగుల విఫలయత్నం

రెండు రౌండ్ల కాల్పులు

- డిప్యూటీ మేనేజర్‌కు గాయాలు
- ఏడుగురు నిందితులు ఉన్నట్లు పోలీసుల వెల్లడి
- సేఫ్టీ లాకర్ తెరవకపోవడంతో వెండి నగలతో నిందితుల పరారీ

మెయిన్‌లో..

## మిల్లర్లు సిఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సిఐకి వెంటనే అందజేయాలి

- గ్రామపంచాయతీ అధికారులు వస్తున్నందున క్లస్టర్ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



మెయిన్‌లో..

# నేటి నుంచి సారథి

## గ్రేటర్ హైదరాబాద్‌లో సారథి పోర్టల్ సేవలు ప్రారంభం




**హైదరాబాద్, ఆగస్టు 13 (జనంసాక్షి):**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో ని అన్ని ఆర్టీఏ కార్యాలయాల్లో బుధవారం నుంచి సారథి పోర్టల్ సేవలు ప్రారంభం కానున్నాయి. హైదరాబాద్ జిల్లాలో ఇప్పటికే సారథి సేవలు అందుబాటులోకి వచ్చాయి. మేడ్చల్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన డేటాను ఆగస్టు 7న సారథి టెక్నికల్ టీం సేకరించి, పరిశీలన అనంతరం సారథి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసింది. ఇకపై గ్రేటర్ పరిధిలోని వాహనదారులు ఆర్టీఏ సేవల కోసం పాత తెలంగాణ పోర్టల్‌కు బదులు సారథి పోర్టల్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని అధికారులు తెలిపారు. అయితే, సారథి సేవల్లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని, రోజుకు 100 మంది లైసెన్స్ సేవల కోసం దరఖాస్తు చేస్తే, సాంకేతిక ఇబ్బందుల వల్ల కేవలం ఐదుగురి దరఖాస్తులు మాత్రమే ఆమోదం పొందుతున్నా యని అధికారులు వెల్లడించారు. ఈ సమస్యలను త్వరగా పరిష్క రించి, సేవలను సరళతరం చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## వికారాబాద్ కలెక్టరేట్‌లో ఏసీబీ దాడులు

- లంచం తీసుకుంటూ పట్టుబడిన జూనియర్ అసిస్టెంట్ సుజాత
- భూమి ప్రొసీడింగ్ కోసం 20,000 డిమాండ్
- ముందుగా 5000 చెల్లింపు
- మరో 15000 లంచం తీసుకుంటుండగా పట్టుబడిన వైనం
- రంగారెడ్డి డివిజన్ ఎసిబి డిఎస్పి అశోక్ కుమార్ వెల్లడి

మెయిన్‌లో..

## తాండూరు ఆర్టీసీ డిపోలో ఉత్తమ ఈపీకే సాధించిన వారికి బహుమతులు

**తాండూరు, ఆగస్టు 12 (జనంసాక్షి):** రక్షాబంధన్ పండగ సందర్భంగా తాండూరు ఆర్టీసీ డిపోలో ఉత్తమ ఈపీకే (ఎర్నింగ్స్ పర్ కిలోమీటర్) సాధించిన డ్రైవర్లు, కండక్టర్లకు డిపో మేనేజర్ సురేష్ కుమార్ బహుమతులు అందజేశారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ ఆదాయాన్ని పెంచేందుకు డ్రైవర్లు, కండక్టర్లు కృషి చేయాలని, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులుపాల్గొన్నారు.

## పైరవీల డిప్యూటేషన్లను రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో రాజకీయ నాయకుల పైరవీలతో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ , జిల్లా విద్యాశాఖ అధికారుల కార్యాలయాల నుండి కొందరు ఉపాధ్యాయులు ఇప్పటికే ఎక్కువ సంఖ్యలో డిప్యూటేషన్లతో గ్రామీణ గిరిజన ప్రాంతాలను వదిలి హైదరాబాద్ పట్టణ ప్రాంతాలకు క్యూ కడుతున్నారని దాంతో గ్రామీణ గిరిజన ప్రాంతాల విద్యార్థులు విద్యా నష్టపోతున్నారని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్ జిల్లేడు చౌదర్‌గుడా మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ముందు ప్లాక్ కార్డులతో ఆందోళనకు దిగారు చౌదర్ మండలం మొదలుకొని కొందుర్గు ఫరూక్ నగర్ నందిగామ కొత్తూరు మండలాలతో పాటు జిల్లా వ్యాప్తంగా అక్రమడి ప్యూటేషన్ల పరంపర కొనసాగుతుందని దీనికి రాజకీయ నాయకుల పైరవీలే కారణమని, ఉపాధ్యాయుల అమ్యామ్యాల పర్వంతోనే అక్రమ డిప్యూటేషన్ల పర్వం కొనసాగుతుందని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికే ఇచ్చిన డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాని బంధ నలను తుంగలో తొక్కుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసు కోవాలనిడి మాండ్ చేశారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్ర మంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివశంకర్ ప్రవీణ్‌మనీ రాజుసరేలే ఓకే పాల్గొన్నారు.

## ఇల్లు కూలి కడేద్దు మృతి



**బషీరాబాద్ ఆగష్టు 12 (జనంసాక్షి):** ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలి కాడెద్దు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పూర్తి వివరాల లోకి వెళితే క్యాద్గిరా గ్రామానికి చెందిన రైతు మహ మ్మద్ అహ్మద్ కాడెద్దు లతో వ్యవసాయం చేసి రాత్రి వర్షం కురవడంతో తను ఉంటున్న ఇంట్లోనే కాడెద్దులను కట్టేశాడు,రాత్రి కురుస్తు న్న భారీ వర్షానికి అమాంతంగా ఇల్లు కూలి ఎద్దుపై పడటంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఆ రైతుని ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కేశంపేట్ , ఆగష్టు 12 (జనంసాక్షి) :** మండల పరిధిలోని భోదునం పల్లి గ్రామానికి చెందిన దోమ మణెమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయాన్ని తెలుసుకున్న గ్రామ మాజీ వార్డు సభ్యులు ఎదిరే నాగేశ్వర్ మ్మ తురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 3 వేల రూపాయల ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తర్ర బాలకిష్టి, మాజీ సర్పంచ్ ఎదిరే కళమ్మ వెంకటయ్య, పిప్పళ్ళ అశోక్ , ఎదిరే మల్లయ్య, చాకలి నరసింహ, ఏదిరే వెంకటేష్ , బాయి గడ్డ మహేష్ , ఎదిరే శ్రీకాంత్, దోమ యాదయ్య , విజయ్ , నరేష్, మల్లేష్, మనీష్ పాల్గొన్నారు.



**బొంరాస్ పేట, ఆగష్టు 11 (జనంసాక్షి):** మండల కేంద్రంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు కన్నుల పండుగగా ప్రారంభమయ్యాయి. సోమవారం బొడ్రాయి,విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా డోలు వాయిద్యాలు,భజన కార్యక్రమంతో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. మంగళ, బుధవారాల్లో కూడా కార్యక్రమాలు కొనసాగుతాయని పండితులు తెలిపారు.

### రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా..

# శంషాబాద్‌లో కేంద్రానికి వ్యతిరేకంగా ర్యాలీ



**రాజేంద్రనగర్,ఆగష్టు12(జనంసాక్షి):** రాహుల్ గాంధీ అక్రమ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మున్సిపల్ అధ్యక్షులు సంజయ్ యాదవ్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ జల్పల్లి నరేందర్, ప్రధాన కార్యదర్శి సదా లక్ష్మీ , శంషాబాద్ కాంటెస్ట్ జడ్పిటిసి గడ్డం విజయ శేఖర్ యాదవ్, డిసిసి అధికార ప్రతినిధి సులోచన మహిళా అధ్యక్షురాలు రమాదేవి శంషాబాద్ లోని అంబేద్కర్ విగ్రహనికి నివాళులర్పించి అనంతరం కేంద్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మతో హైదరాబాద్ బెంగుళూరు జాతీయ రహదారి పైన బయటయించి, అనంతరం ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ తప్పు చేయకుంటే మోడీ ఎందుకు బయపడుతున్నాడని అన్ని ఆధారాలతో రాహుల్ గాంధీ మహాకూటమి సభ్యులు ఎన్నికల కమిషన్‌ని కలవడానికి వెళితే అక్రమంగా అరెస్టు చేశారనీ, భారత రాజ్యాం గం ప్రకారం ఒకే వ్యక్తికి ఒక ఓటు ఉండాలనే నినాదంతో రాహుల్ గాంధీ మహాకూటమి సభ్యులు ముందుకు కొనసాగు తున్నడని అమెరికా లాంటి దేశా ల్లో కూడా బ్యాలెట్ పేపర్ వాడు తున్నారని చంద్రబాబు నాయుడు నితీష్ కుమార్ లేకపోతే బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అయ్యేదే కాద ని, రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాం ధీ ప్రధానమంత్రి అవుతాడని ఆయన ధీమా వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం లో ఒక వ్యక్తి నాలుగు చోట్ల ఓటు వేసే అవకాశం లేదని ఓటు అనేది ఒకే ప్రాంతంలో ఒకే వ్యక్తి వేయాలని, నియమాలను తుంగలో తొక్కి ఒక వ్యక్తి నాలుగు చోట్ల ఓటు వేస్తే నే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిందనీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీనీ అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే ఆయనకు కేంద్రం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కాంటెస్ట్ జడ్పీటీసీ గడ్డం విజయ యాదవ్, బొబ్బిలి శేఖర్ శంషుద్దీన్, కౌన్సిలర్ శ్రీకాంత్ యాదవ్, తాజ్ బాబా, గణేష్ నాయక్, బంగారం కుమార్ అంజయ్య యాదవ్, ప్రవీణ్ మిట్టు, నరసింహ, శ్రీధర్ యాదవ్, రవి నాయక్, అక్రమ్, జయమ్మ లింగం గౌడ్ రఘు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## ఫలించిన పరమేశన్న కృషి..!

- మంత్రి ఆదేశాలతో జీహెచ్ఎంసీ చేతికి ఉప్పల్ రహదారి పనులు
- కమిషనర్ గ్రీన్ సిగ్నల్‌తో అతిత్వరలోనే ప్రారంభం కానున్న పనులు




**ఉప్పల్ ఆగష్టు 12 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషి ఫలించింది. ఫలితంగా అతిత్వరలోనే ఉప్పల్ రింగురోడ్డు- నల్లచెరువు వరకు రహదారి పనులు ప్రారంభం కానున్నాయి. ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారిపై వాహనదారుల, స్థానికుల కష్టాలు తీరనున్నాయి. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలతో జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ గారు రహదారిని నిర్మించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కారిడార్‌తో సంబంధం లేకుండా రోడ్డు నిర్మాణం, మరమ్మతు వంటి పనులను వెంటనే చేపట్టనున్నారు. ఉప్పల్ -నారపల్లి మధ్యలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి అధ్వాన్నంగా మారింది. వర్షాకాలంలో వరద, బురద.. వేసవిలో దుమ్ము చెలరేగుతుంది. ఇలాంటి పరిస్థితిలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందు ముల పరమేశ్వర్‌రెడ్డి చేసిన కృషి ఫలించింది. ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బీ కంట్రోల్‌లో ఉంది. ఏదైనా రోడ్డు అభివృద్ధి, మరమ్మతు పనులనే ఈ రెండు విభాగాలే చేపట్టాలి. ఎలివేటెడ్ కారిడార్ పనులు ముందుకు పోక. ఉప్పల్‌లో ఈ రెండు విభాగాలు ఎలాంటి పనులను చేపట్టకపోవడంతో రహదారి పరిస్థితి దుర్భరంగా ఉంది. ఇదే విషయాన్ని పరమేశ్వర్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆర్‌అండ్ బీ, నేషనల్ హైవేఎస్ నుంచి ఎన్ఓసీ తీసుకొని ఈ పనులను జీహెచ్ఎంసీకి అప్పగించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించడమే కాకుండా వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు, ఆర్‌అండ్ బీ ఉన్నతాధికారి ధర్మారెడ్డికి మంత్రి ఫోన్‌లో ఇదే విషయాన్ని చెప్పారు. ఇద్దరూ కూడా సానుకూలంగా స్పందించడంతో అతిత్వరలోనే సమ్యకు పరిష్కారం లభించనుంది. పరమేశ్వర్‌రెడ్డి చూపిన చిన్న చొరవతో లక్షలాది మంది కష్టాలు తీరను న్నాయి. ఉప్పల్ మార్గం గుండా వెళ్లే వాహనదారులు ఈ విషయం తెలిసిన వెంటనే థాంక్స్ టూ పరమేష్ అన్నా అని సామాజిక మాధ్యమాల ద్వారా చెబుతున్నారు.

## ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం వేడుకలు

- గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారానికి నిలయం
- ప్రిన్సిపాల్ రామదాసు



**కొడంగల్, ఆగష్టు 12 (జనంసాక్షి):** తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల కళాశాల కొడంగల్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సి పాల్ రామదాసు మాట్లాడుతూ ఎస్ఆర్ రంగ నాథన్ జన్మదిన సందర్భంగా గ్రంథాలయ దినోత్సవం వేడుకలు జరుపుకోవడం జరు గుతుందని తెలిపారు. కావున విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారా నికి నిలయం అని అన్నారు. గ్రంథాలయాలలో ప్రతిరోజు వచ్చే దిన పత్రికలు ,వార పత్రికలు కథల పుస్తకాలు చదివి భావవ్యక్తీకరణ నైపు ణ్యాన్ని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రిన్సి పాల్ రామదాసు విద్యా ర్థులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రామదాసు, కళాశాల గ్రంథాలయ పాలకుడు శ్రీనివాస్ మరియు వైస్ ప్రిన్సిపాల్ పద్మ, అయోధ్య రామయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం



**అబ్దుల్లాపూర్మెట్, ఆగష్టు 12 (జనంసాక్షి):** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ సామాజిక సేవలో భాగంగా ఒక ఆడబిడ్డ పెళ్లికి ఆర్థికసాయం అందించారు. స్థానిక రాజీవ్ గృహకల్ప కాలనీలో నివసిస్తున్న తాడూరి పుష్పలీల - అంజయ్యల కుమార్తె వివాహానికై రూ.10,000 లు అందజేశారు. ఈ సందర్భంగా గ్యారల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తూ, సమా జంలో అవసరమున్న కుటుంబాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందించేం దుకు తాను సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఆడబిడ్డ తల్లిదండ్రులు ఈ సహాయంపై ఆనందం వ్యక్తం చేస్తూ, కష్టకాలంలో తోడ్పాటు అందిం చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# అపోలో మెడికల్ కాలేజీలో ఆధునిక సౌకర్యాలతో ఏసీ బ్లాక్ ప్రారంభం

**హైదరాబాద్ ఆగష్టు 12 (జనంసాక్షి):** అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్, అపోలో మెడికల్ కాలేజీలో ఆధునిక సౌకర్యాలతో కొత్త ఎయిర్ కండీషన్డ్ బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ ఈ విభాగంలో అధునాతన అవుట్‌పేషెంట్ సేవలు, రోగులకు అనుకూలమైన సౌకర్యాలు, మెరుగైన బోధనా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రోగి కేంద్రిత వాతావరణంలో ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించాలన్నమా నిబద్ధతకు ఈ బ్లాక్ ఒక నిదర్శనమన్నారు. ఆధునిక వసతులు, అవుట్‌పేషెంట్ విభాగాలు, ఆధునిక బోధన గదులతో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ తన వైద్య, విద్యా ప్రతిభను మరింత బలోపేతం చేస్తుందన్నారు. మౌలిక వసతుల కంటే ఎక్కువగా 'సర్వీస్ విత్ ఏ స్మైల్' అనే అపోలో వారసత్వం మమ్మల్ని ముందుకు తీసుకు వెళ్తుందన్నారు. చేసే ప్రతి పనిని మనస్సు పెట్టి చేస్తామన్నారు. ఈ కొత్త బ్లాక్ వల్ల రోగుల రాకపోకలు సజావుగా జరుగుతాయన్నారు. ప్రత్యేక వైద్య సేవల విస్త రణ, అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు అధునా తన అధ్యయన వాతావరణం కలుగుతుందన్నారు. సింగరేణి హెల్ప్‌డెస్క్ ద్వారా సింగరేణి ఉద్యోగులకు వేగవంతమైన, వ్యక్తిగత సహాయం అందించబడుతుందన్నారు.దీనిద్వారా రెండు సంస్థల మధ్య సహకారం బలపడుతుందని చెప్పారు.

**సింగరేణి హెల్ప్‌డెస్క్ ప్రారంభం**




సింగరేణి ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన సింగరేణి హెల్ప్‌డెస్క్‌ను సింగ రేణి కొల్లియరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బాలరాం ప్రారంభించారు. ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా సింగరేణి ఉద్యోగులు, ఆయా కుటుంబాలకు సులభంగా ఆరోగ్య సేవలు, సహాయం అందించబడుతుంది. ఈ కార్యక్రమంలో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ డీన్ డాక్టర్ కే మనోహర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణా రెడ్డి, సింగరేణి కొల్లియరీస్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ బాలకోటయ్య కసుకుర్తి, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ వాసీ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రాలో స్వచ్ఛ భారత్ హర్గర్ తిరంగా హర్గర్ స్వచ్ఛత"

**కాప్రా, ఆగష్టు, 12 (జనంసాక్షి) :** స్వచ్ భారత్ కార్యక్రమాల్లో భాగంగా హర్గర్ తిరంగా హర్గర్ స్వచ్ఛత" కార్యక్రమాన్ని మంగళవారం కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్ డి మార్ట్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిమార్ట్ ను ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ప్రజలు నివేక్షగా చెత్తను పడవేయడం ఆరుబయట మలమూత్ర విసర్జన చేయడం జరుగుతున్నందున అట్టి ప్రాంతాన్ని శుభ్రం చేసి వాల్ పెయింటింగ్ చేయించడం, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ కుషాయిగూడ స్కూలు విద్యార్థిని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించడం, వనమ ఉత్సవ కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల మొక్కలను మెడిసినల్ ప్లాంట్స్ విద్యార్థినీ విద్యా




ర్థులకు డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ డీసీ ఎస్ డబ్ల్యూ ఎం గోపాల్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ మధుసూదన్ రావు,స్వచ్ఛభారత్ జి.హెచ్.ఎం.సి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీమతి యశశ్రీ, ఎన్జీవో ఆర్గనైజేషన్ మేధా, జ్యోతి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు



మూడు రంగుల జెండాలతో, కార్డులతో తో హర్గర్ కిరణ్ చేశారు. మరియు తెలంగాణ రైజింగ్ బ్యానర్ పై జాతీయతను చాటే విధంగా విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు మున్సిపల్ సిబ్బంది సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్ హెచ్ వి పద్మావతి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.అక్కడ చెత్త పడకుండా కంట్రోల్ చేయడానికి డి మార్ట్ యాజమాన్యం సీసీ కెమెరా, మైక్ ను స్వచ్ఛందంగా అందజేశారు.

## జాతీయ స్థాయికి సిఆర్పిఎఫ్ విద్యార్థి ఆదిత్య బిజు ఎంపిక

**జవహర్ నగర్ ఆగష్టు 12 (జనంసాక్షి):** ఉత్తమక్రమ శిక్షణ నాణ్యమైన శిక్షణతో విద్యార్థులు ఉత్తమ లక్ష్యాలకు ఎదుగుతారని సిఆర్పిఎఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ డి అపర్ణ తెలిపారు, సీబీఎస్సీ నిర్వహిం చిన క్లస్టర్ సెవెన్ ఆంధ్రప్ర దేశ్ అండ్ తెలంగాణ ల రాష్ట్రస్థా యిలో నిర్వహించిన సీబీఎస్సీ అథ్లెటిక్స్ టోర్నమెం ట్లో సిఆర్పిఎఫ్ పాఠశాల విద్యార్థిని ఆదిత్య బిజు 12వ తరగతి విద్యార్థి అండర్ 19 లాంగ్ జంప్ ట్రిపుల్ జంప్ భాగాలలో బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయికి ఎంపికైనట్లు సిఆర్పిఎఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ డి అపర్ణ తెలిపారు, విద్యతోపాటు ఉత్తమమైన శిక్షణలో ఆదిత్య బిజు ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ జాతీయస్థాయికి ఎంపిక అవ్వటం



శుభ పరిణామం అని వచ్చే నెల 9 నుంచి 16 వరకు వారణాసిలో జరిగే అతులానంద్ ఇం టర్నేషనల్ స్కూల్లో జరిగే సీబీఎస్సీ జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సిఆర్పిఎఫ్ పాఠ శాల నుంచి ఆదిత్య బిజి ఎంపికైనట్లు తెలిపారు. ఆదిత్య బిజి ఎంపిక పట్ల పాఠశాల ఆవరణలో అభినందన సభ నిర్వహించారు సభలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి సమ యం క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు చదువుతోపాటు విద్యార్థికి ఎంతో ఉప యోగ పడతాయని తెలిపారు. ఉత్తమమైన శిక్షణలో క్రమశిక్షణ కలిగిన మేలుకులతో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో విద్యార్థులు రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు,

ఈ అభినందన కార్యక్రమంలో విజేత తల్లిదండ్రులు, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ హరి శంకర్, హెడ్ మిస్సెస్ ఆశాజి కుమారి, ఉపాధ్యాయులు కూరపాటి రాజశేఖర్, టి మన్మధరావు, సీనియర్ ఉపాధ్యాయులు నవనీత రాణి, కిషోర్ కుమార్, గోపాలకృష్ణ, వెంకట్ రాజు, బి చంద్రశేఖర్, పాల్గొని ఎంపిక కాబడిన విద్యార్థిని అభినందించారు.

## నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు శిక్షణ కార్యక్రమం



**దోమ ఆగష్టు 12 (జనంసాక్షి):** ఈరోజు దోమ మండలంలో రైతు వేదిక నందు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగం గా నూతనంగా అర్హులైన మహిళలు, వృద్ధ మహిళలు, కిశోర బాలికలను, దివ్యాంగులను, సంఘాలలో చేర్పించడంపై గ్రామ సంఘాల పదాధికారులకు, వివో ఏలకు, అవగాహన కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. వారిని సంఘాలలో చేర్పించి ఆర్థికంగా, సామాజికంగా ఎదిగే విధంగా చూస్తూ ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి అన్ని పథకాలను వారికి చేరే విధంగా ఈ సంఘాలు దోహదపడతాయి. ప్రతి గ్రామంలో వీరిని సోషల్ మ్యాప్ ద్వారా గుర్తించి నాలుగు రకాల సంఘాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. సంఘాలు ఏర్పాటు చేసి ఆన్లైన్ నందు ఎంట్రీ చేయడం జరుగుతుంది. ఈ విధంగా చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి లబ్ధిని పొందవచ్చును.ఈ కార్యక్రమంలో దోమ మండల ఏపీఎం శోభ, ఎంపీడీఓ గ్యామా, మండల విద్యాధికారి వెంకట్,గ్రామ సంఘం ఓబీ సభ్యులు, మండల మహిళా సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ డే కార్యక్రమం

- విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై.సత్యనారాయణ




**కొడంగల్ ,ఆగష్టు 12 (జనంసాక్షి):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల కొడంగల్ లో యాంటీ ర్యాగింగ్ డే ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్.ఐ. సత్య నారాయణ హాజరై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 1997 ర్యాగింగ్ చట్టం సెక్షన్ 4 ప్రకారం ర్యాగింగ్ వల్ల ఆరు సంవత్సరాలపైబడి జైలు శిక్ష పడిన ఏ విద్యార్థి కూడా ఇతర విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనర్హులని, ఇతరుల్ని మానసికంగా లేదా శారీరకంగా, మాటలతో లేదా భౌతికంగా, కులం లేదా మతం పేరుతో దూషించడం లేదా భాధ పెట్టడం, బాడీ షేమింగ్ వంటివి నేరమన్నారు. ర్యాగింగ్ ఒక అసాంఘిక అకృత్యమని, దాని జోలికి ఎవరు వెళ్ళవద్దని, మానవులంతా సమానమని, కళాశాలలో గల విద్యార్థులు స్నేహ భావంతో మెలిగి కుటుంబ సభ్యుల వలె కలిసి మెలిసి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బి. శ్రీనివాస్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ కోఆర్డినేటర్ ఆర్. శ్రీనివాస్, ఐ. క్యూ. ఏ.సి కోఆర్డినేటర్ టి.రాంబాబు కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ, మహాసభల గోడపత్రిక విడుదల



**బోడుప్పల్,ఆగష్టు 12 (జనంసాక్షి):** మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ, మహాసభల గోడపత్రిక ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ, మహాసభలో 2025,ఆగష్టు 19 నుంచి 22 వరకు మహారాజా గార్డెన్, గాజులరామారం షాపూర్ నగర్, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మహాసభలు జరుగుతాయని తెలియజేశారు. ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్రం నుంచి 1000 మంది ప్రతినిధులు పాల్గొని 4 రోజులు ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను నిర్ణయిస్తారు. భారతదేశంలో 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ దేశంలో మతసామరస్యం కోసం లౌకిక రాజ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపిరాజు, బికేఎంయు మండల కార్యదర్శి కె మహాలక్ష్మి, మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, సోమరాజు, సిహెచ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీ తహశీల్దార్ షాహేదా బేగం



**బషీరాబాద్, ఆగష్టు 12 (జనంసాక్షి):** బషీరాబాద్ మండల పరిధిలో జీవన్గీ గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి కాలువల ద్వారా నీరు ఇళ్లలోకి చేరి,నిత్యవసర వస్తువులు తడిసిపోవడంతో ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు జీవన్గీ గ్రామంను తహశీల్దార్ షాహేదా బేగం సందర్శించారు.వారి పరిస్థితులను తెలుసుకొని ఒక్కో కుటుంబానికి 10కిలోల బియ్యమును పది కుటుంబాలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల స్వామి,మార్కెట్ కమిటీ చైర్మన్ జి.మాధవరెడ్డి,గ్రామ పెద్దలు మాణిక్ రెడ్డి,ఆర్.ఐ నాగార్జున,గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజయ గణపతి ఆలయంలో సంకష్ట హర చతుర్థి వేడుకలు

- అన్నదాతకు ఘన సన్మానం



**అల్వాల్, ఆగస్టు 12 (జనంసాక్షి) :** అల్వాల్ లోతుకుంట రోడ్‌లోని విజయ గణపతి దేవాలయంలో సంకష్ట హర చతుర్థి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, గణపతి హోమం నిర్వహించిన అనంతరం దాత నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అన్నదాన దాతకు ఆలయ అధ్యక్షులు కె. ప్రకాష్ బాబు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో రాజకుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పూదరి రాజేష్ గౌడ్ (కన్న), సత్యనారాయణరావు, నారం రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

## శ్రీ ఏకాంబరి దేవస్థాన అధ్యక్షుని పదవిపై వ్యతిరేకత



**బషీరాబాద్,ఆగస్టు 12 (జనంసాక్షి):** బషీరాబాద్ మండల పరిధిలో శ్రీ ఏకాం బరి రామలింగేశ్వర స్వామి దేవాలయానికి నూతనంగా పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి దేవస్థాన కమిటీ అధ్యక్షులుగా నియమించారు.ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ బీసీ మండల అధ్యక్షులు పి.కె శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ గతంలో శాసనసభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పనిచేయని వారికి పదవులు ఎందుకు ఇస్తున్నారని అన్నారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఇవ్వడం లేదని,పార్టీ ఫిరాయించిన వారికి పద వులు ఎలా ఇస్తారని విమర్శించారు.బీసీ లందరూ ఏకం కండి బీసీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోం అన్నారు.వెంటనే శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులను తొలగించి ఆ స్థానం బీసీలకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ బీసీ మండల అధ్యక్షులు పి.కె శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

## డయాలసిస్ పేషెంట్‌కి అండగా పిట్టల నాగరాజు



**మల్కాజిగిరి, ఆగస్టు12(జనంసాక్షి):** వినాయక నగర్ డివిజన్ పరిధిలోని వాజ్పేయి నగర్ లో నివాసం ఉంటున్న జ్యోతి అనే నిరుపేద వృద్ధురాలికి రెండు కిడ్నీలు పాడైపోవడంతో డయాలసిస్ ఖర్చులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు పిట్టల నాగరాజు సొంత డబ్బులను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా 10000 ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ, జ్యోతి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతున్నాను. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై ప్రత్యేకంగా పోరాడే అవకాశాన్ని ప్రజలు కల్పిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పిఎన్ ఆర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేటలో బిజెపి నాయకుల ముందస్తు హౌస్ అరెస్ట్




**బొంరాస్ పేట, ఆగస్టు 12 (జనంసాక్షి):** హైదరాబాదులో పెద్దమ్మ గుడి నిర్మాణ కార్యక్రమానికి బయలుదేరుతారని ముందస్తు సమాచారం మేరకు పోలీసులు బిజెపి నాయకులను హౌజ్ అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు బాబాయ్య నాయుడు మాట్లాడుతూ అక్ర మ అరెస్టులు తగవన్నారు. అరెస్టు అయిన వారిలో మండలాధ్యక్షుడు శ్రావణ్ గౌడ్, మాజీ అధ్యక్షుడు నర్సింలు,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పరి జగదీష్,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జనార్ధన్, జనరల్ సెక్రెటరీ అనిల్ సాగర్, రాజు తదితరులు ఉన్నారు.

# చెట్లను నాటండి వాటిని పరిరక్షించండి

- కళాశాల ప్రిన్సిపాల్ డా.పి.సురేష్ బాబు



**హయత్ నగర్, ఆగస్టు 12 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 12.8.2025 తేదీన అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా "మేరా యువభారత్" రంగారెడ్డి జిల్లా విభాగం, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల సంయుక్త ఆధ్వర్యం లో "ఏక్ పేడ్ మాకే నామ్" అనే కార్యక్రమం పై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. పోటీ లలో విజేతలైన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేష్ బాబు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ దేశంలో అటవీ విస్తీర్ణం బాగా తగ్గిపోయిందని, పర్యావరణ అసమతౌల్యత కారణంగా వర్షాలు సరైన సమయంలో పడటం లేదని వారు పేర్కొన్నారు. దాని ప్రభావం వ్యవసాయ రంగంపై ప్రధానంగా ఉంటుందని, అందుకే మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత సంవత్సరం "ఏక్ పెడ్ మాకే నామ్" (తల్లిపేరుమీదఒకమొక్క నాటడం) అనే కార్యక్రమాన్ని ప్రారంభించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా యువజన అధికారి టీ ఐజయ్య మాట్లాడుతూ యువత తోనే ఏదైనా సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తల్లి పేరు మీద ఒక మొక్కను నాటాలని, దానిని తల్లిలాగే కాపాడుకోవాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ అపర్ణ చతుర్వేది, ఏ.మల్లేశం వ్యవహరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఈ.యాదగిరి రెడ్డి, డాక్టర్ ఎస్.శారదా దేవి, అధ్యాపకులు ఏ.యాదయ్య, లైబ్రేరియన్ డాక్టర్ ఏ.దుర్గాప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కే.అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం



**హయత్ నగర్, ఆగస్టు 12 (జనంసాక్షి):** హయత్ నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గ్రంథాలయ విభాగం డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకొని కళాశాల ఆధ్వర్యం లో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని కళాశాల గ్రంథపాలకుడు డాక్టర్ ఏ దుర్గాప్రసాద్ అధ్యక్షతన డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ షియాలి రామామృత రంగనాథన్, గ్రంథాలయ శాస్త్ర పితామహుడిగా వారు 100 కి పైగా పుస్తకాలు రచించి, 1500 గ్రంథాలయ శాస్త్ర పరిశోధన వ్యాసాలు ప్రచురించారని వారు అన్నారు. యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ భారతదేశ మొట్ట మొదటి విశ్వవిద్యాలయ గ్రంథపాలకులుగా, జాతీయ ప్రొఫెసర్ గా పద్మశ్రీ అవార్డును పొందారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు హాజరై, మాట్లాడుతూ డాక్టర్. రంగనాథన్ సేవలు గ్రంథాలయ అభివృద్ధితో పాటు, గ్రంథాలయ సమాచార శాస్త్రాన్ని భారత దేశం లో వివిధ యూనివర్సిటీ లలో అభివృద్ధి చేశారని వారు తెలిపారు. విద్యార్థులు కళాశాల గ్రంథాలయాన్ని వినియోగించుకొని జీవిత నిర్మాణం చేసుకోవాలని, చదివే అలవాటును పెంపొందిం ఓచుకోవాలని వారు తెలియజేశారు. అకాడమిక్ సెమిస్టర్ పరీక్షలతో పాటు, ప్రవేశ పరీక్షలు పోటీ పరీక్షలపై ప్రిపేర్ కావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్. యాదగిరి రెడ్డి, డాక్టర్ మక్ల, డాక్టర్.వెంకటేశ్వర్లు, డాక్టర్.అపర్ణ చతుర్వేది, డాక్టర్ శారద, డాక్టర్ నాగరాజు, డాక్టర్. అనిత, డాక్టర్.బాల నరసింహ, డాక్టర్.శేఖర్, మల్లేశం, డాక్టర్.యాదయ్య రజిత, గ్రంథాలయ సిబ్బంది ఉదయ్ నాయక్, కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఉత్సవ సమితి నూతన కార్యవర్గం ఎన్నిక

- వేల్లడించిన హిందూ ఉత్సవ సమితి



**తాండూరు అగస్టు 12(జనంసాక్షి):** హిందూ ఉత్సవ కేంద్ర సమితి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సమితి అధ్యక్షురాలు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, ప్రధాన కార్యదర్శి, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలులు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ రోడ్డు మార్గంలోని హిందూ ఉత్సవ సమితి స్థలం వద్ద సమావేశం ఏర్పాటు చేసి కార్యవర్గాన్ని ప్రకటించారు. ఇప్పటికే సమితి గౌరవాధ్యక్షులుగా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, అధ్యక్షురాలుగా స్వప్న పరిమళ్, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల నర్సింలు, కోశాధికారిగా రొంపల్లి సంతోష్ లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. తాజాగా ఉపాధ్యక్షులుగా తర్లపల్లి భాను కుమార్, గూలి పరమేశ్వర్ స్వామి, మణపురం రామకృష్ణ, బాతుల నాగరాజ్, డి.శ్రీకాంత్ రెడ్డి, అల్లాపురం శ్రీకాంత్, శ్రీకాంత్ రెడ్డి, అంతారం రమేష్, కోటం ప్రసాద్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు.అదేవిధంగా సహా కార్యదర్శులుగా పరమతి వెంకటేశం (మిర్చి), మంతన్ గౌడ్ అశోక్, కోట్ల రాజ్ కుమార్, రాజేందర్ రెడ్డి, హరిప్రసాద్ గౌడ్, బీడే లోకేష్, సందీప్ రెడ్డి, రజక నర్సింహా, వడ్డె పరమేష్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. అధికార ప్రతినిధిగా పర్యాద రామకృష్ణను ఎన్నుకున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా కార్య నిర్వహాక కార్యదర్శులుగా బోయ రాజు, అనిల్ గౌడ్, గోపాల్ చౌహాన్, సాంస్కృతిక కార్యదర్శులుగా దావులయ్య, తట్టేపల్లి నరేష్, దేవగారి రమేష్, సమన్వయ కమిటి సభ్యులుగా జుంటుపల్లి వెంకట్, సురేష్ నాయక్, ఎస్. వెంకటేష్, దివిటి ఎల్లప్ప, బీజే దత్తు, ఎస్. ప్రవీణ్, మధు, గౌడంపల్లి వసంత్, ప్రచార కార్యదర్శులుగా తాండ్ర నరేష్, కుమార్ వాల్మీకీ, గోపాల్, న్యాయ సలహదారులుగా పాశం రవికుమార్, మిస్కిన్ దేవరాజ్, ఆధ్యాత్మిక సలహాదారులుగా మడపతి సిద్దిలింగయ్య స్వామిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరితో పాటు ముఖ్య సలహా దారుల కమిటిని కూడా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు స్వప్న పరిమళ్, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలులు మాట్లాడుతూ వచ్చే వినాయక చవితితో పాటు అన్ని పండగలు ప్రశాంతంగా నిర్వహించేలా హిందూ ఉత్సవ సమితి కృషి చేస్తుందని అన్నారు. ఇందుకు సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరఫున శామీర్ పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా పల్లవి ప్రోగ్రెసివ్ హై స్కూల్ కు చెందిన మాధవరెడ్డి దంపతులు 25 కిలోల బియ్యం అందజేశారు.ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు జేకే శేఖర్ యాదవ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 12 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్‌లో మంగళవారం మాకాలమ్మలమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన శ్రీ అమ్మవారి ఓడి బియ్యం అన్నదాన కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ బిజెపి కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్స రం ఎంతో ఘనంగా ఓడి బియ్యం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి కి తాను ఆలయ కమిటీ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాన న్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు హనుమంత్ చారి, శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.

## బిజెపికి బీసీల పట్ల ప్రేమ కాదు

- కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చుటలో ప్రేమ
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

**హయత్ నగర్, ఆగస్టు 12 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) హయత్ నగర్ సర్కిల్ కమిటీ సమావేశం కొత్త గణేష్ గౌడ్ అధ్యక్షతన హయత్ నగర్ లోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి పగడాల యాదయ్య హాజరైనారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి పార్లమెంటుకు 8 మంది సభ్యులను పంపిన నేడు ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు, ఇద్దరూ కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు మొండి చేయి చూపిస్తున్నారు. బీసీల పట్ల బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 42% రిజర్వేషన్ బిల్లుని వెంటనే ఆమోదించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ బిల్లు ఆమోదించి గవర్నర్ కు పంపితే అది అమలు చేయకుండా, ఆమోదించకుండా తొక్కి పెడుతున్నదని వారు అన్నారు. బిజెపి మాటల్లో తేనె, చేతల్లో విషముగకే ఈ బిజెపిని అర్థం చేసుకోవాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు గానీ నేడు తెలంగాణకు నిధులు కేటాయించడంలో వారికి ఓటు వేసిన వారిని నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించిన చందంగా బిజెపి నాయకుల తీరు ఉన్నదని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు రాష్ట్రపతితో ఆమోదింపజేసి రేపు జరిగే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యే విధంగా చూడాలని వారు పేర్కొన్నారు. బిజెపికి బీసీల పట్ల ప్రేమ



కాదు కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చుటలో ప్రేమ చూపిస్తుందని వారు తెలిపారు. నేడు అనేక కాలనీలలో సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు ఉన్నారని, అనేక శివారు కాలనీలలో నేటికీ డ్రైనేజ్, వాటర్, సీసీ రోడ్లు, కనీసం ఫార్మేషన్ రోడ్లు కూడా వేయని కాలనీలు ఉన్నాయని, కాలనీలలో ఉన్న బిజెపి కార్పొరేటర్లు కేంద్రం నుండి జిహెచ్ఎంసి నుండి వచ్చే నిధులను శివారు కాలనీలకు కేటాయించకుండా సిటీలోని ఉన్న సీసీ రోడ్డులను తొలగించి మరల సిసి రోడ్లు వేస్తున్నారు తప్ప శివారు కాలనీల సమస్యలని పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని వారు తెలియజేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం, కార్పొరేటర్లు దృష్టికి తీసుకు వచ్చి ప్రజా పోరాటాల ద్వారా సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు సిహెచ్ కృష్ణయ్య, భీమనపల్లి కనకయ్య, సిహెచ్ మల్లేశం, దోనూరు కృష్ణారెడ్డి, జక్కిడి అనిల్ రెడ్డి, పాల్గొన్నారు.

## నేడు చర్లపల్లి పారిశ్రామికవాడలో

### ఉచిత మల్టీ వైద్యశిభిరం

- కార్మికులు పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకోవాలి

**కాప్రా, ఆగస్టు 12 (జనంసాక్షి) :** చర్లపల్లి పారిశ్రామికవాడ పారిశ్రామికవేత్తల సంఘం అడిటోరియంలో బుదవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 04 గంటల ఉచిత మల్టీ వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్టు చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం అధ్యక్షుడు డి. శ్రీనివాస్ రెడ్డి చర్లపల్లి ఐలా అధ్యక్షుడు కె. గోవిందరెడ్డిలు తెలిపారు. చర్లపల్లి పారిశ్రామికవేత్తల సంఘం, చర్లపల్లి ఐలా, లయన్స్ క్లబ్ అఫ్ గోల్డెన్ జూబ్లీ, లయన్స్ ల్లబ్ అఫ్ హైదరాబాద్ ఇండస్ట్రీస్ వారి అధ్వర్యంలో జీనియా అనుపత్రి, ఏషియన్ ఇనిస్ట్యూట్ అఫ్ నెఫ్రాలజీ, రెనోవ డిడిహెచ్ ఆసుపత్రి, ఎమ్ఎస్ఎస్ రెడ్డి లయన్స్ ఐ ఆసుపత్రి వారి సౌజన్యంతో చర్లపల్లి పారిశ్రామికవాడలో జెనరల్ చెకప్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, గుండె, కంటి, నెఫ్రాలాజీ, క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిదిగా ఉప్పల్ ఎమ్మేల్యే బండారి లక్ష్మారెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్‌లు పాల్గొని ప్రారంభింస్తారు. పారిశ్రామికవాడకు చెందిన కార్మికులు వారి కుటంబ సభ్యులు పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజేస్తాం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాన
- పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి

**యాచారం, ఆగస్ట్ 12 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందజే స్తామని, రేషన్‌కార్డుల దరఖాస్తులు, జారీ నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు.మండల పరిధిలో మాల్ ,మేడిపల్లి నానక్ నగర్ గ్రామాల్లో8 కోట్ల రూ.తో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు మాల్ లో హెచ్ సిసిబిబి బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు కూడా మంజురు చేయలేదన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా సాగుతుందని అన్నారు. మండలానికి ఐదువేల మందికి రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. మాల్ పరిసర ప్రాంతాల ప్రజలు బ్యాంకు సేవలో వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్



గుర్నాథ్ రెడ్డి, పిఏసిఎస్సి చైర్మన్ తోట రాజేందర్ రేడ్డి, డైరెక్టర్ నరసింహ,గులాం అక్బర్, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,ఎమ్మార్వో అయ్యప్ప ఎంపీడీవో రాధా రాణి, మాజీ సర్పంచ్ కవిత శేఖర్, కాంగ్రెస్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, బట్టు శ్రీనివాస్,మోట శ్రీశైలం, లిక్కి వెంకటరెడ్డి, ముత్యాల వెంకట్ రెడ్డి, వరికుప్పల సుధాకర్ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### నేడే చివరి తేదీ..

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

- కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్



**బొంరాస్ పేట,ఆగస్టు 12 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుభీమాకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 13 వరకు అవకాశం కల్పించిందని, 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగిన రైతులు అర్హులన్నారు. నూతన పట్టాదారు పాసుపుస్తకా లు పొందిన రైతులు తప్పనిసరిగా రైతుబీమా దరఖాస్తు ఫారం, రైతు ఆధార్ కార్డు పట్టా దారు పాస్ పుస్తకము నామిని యొక్క ఆధార్ కార్డు జిరాక్స్‌తో ఆయా రైతు వేదికల్లోని వ్యవసాయ విస్తరణ అధికా రులకు అందజే యాలన్నారు. మంగళవారం ఆయన దుద్యాల మం డలం పోలేపల్లి గ్రామంలో కొనసాగుతున్న రైతు బీమా దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని పోలేపల్లి వ్యవ సాయ విస్తరణ అధికారి మనికేశ్వరిణి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు




**మర్పల్లి ఆగస్ట్ 09 (జనంసాక్షి):** రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై దాడులు చేయడం, విగ్రహాలను ధ్వంసం చేయడం లాంటివి జరిగిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని జిల్లా బిజెపి కార్యదర్శి మల్లేష్ యాదవ్ అన్నారు. ఇటీవల జూబ్లీహిల్స్ లో విగ్రహాల ధ్వంసం నిరసనగా మంగళవారం జూబ్లీహిల్స్ కుంకుమార్చన కార్యక్రమానికి వెళ్తున్న బిజెపి నాయకులను మంగళవారం మర్పల్లి పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో నాగయ్య, లక్ష్మణ్, శ్రీధర్ రెడ్డి, మధుకర్, శ్రీకాంత్, గోపాల్, చంద్రశేఖర్, పాల్గొన్నారు.

## రైతులు వెళ్లే దారిని కబ్జా నుంచి విముక్తి చేయాలి




**శామీర్ పేట (జనంసాక్షి):** రైతులు వెళ్లే దారిలో అడ్డుకట్ట వేసి నీటిని నింపుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని శామీర్ పేట తహసీల్దార్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. శామీర్ పేట మండలం పొన్నాల్ గ్రామంలో రైతులు వెళ్లే దారిలో అదే గ్రామానికి చెందిన తూముకుంట రాఘవ రెడ్డి నిత్యం రైతులు వెళ్లే దారిలో అడ్డు కట్టలు వేసి నీటిని నింపి రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు రైతులకు ఇబ్బంది కలిగిస్తున్న రాఘవరెడ్డి పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో తహసీల్దారును కోరారు. ఈ కార్య క్రమంలో రైతులు పాల్గొన్నారు.

## అనుమతులకు విరుద్ధంగా షెడ్డు నిర్మాణం కూల్చివేత



**రాజేంద్రనగర్,ఆగస్టు12 (జనంసాక్షి):** అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే ఎట్టి పరిస్థితుల్లోనైనా కూల్చివేస్తామని నార్సింగ్ మున్సి పాలిటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం కమిషనర్ ఆదేశాలతో నార్సింగి మున్సి పాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ఓకం పౌండ్‌వాల్ ఏర్పాటు చేసి ఓ అక్రమగది నిర్మాణంను, అలాగే మున్సిపాలిటీ లోని రెసిడెన్షియల్ అనుమ తులు తీసుకొని కమర్షియల్ నిర్మాణ పనులు చేప ట్టిన ఓ వాణిజ్య సముదాయ అక్రమ షెడ్డు నిర్మాణంను టిపిఓ మణిహారిక సమక్షంలో జెసిబితో కూల్చి వేయించారు. తూతూ మంత్రంగానే కూల్చి వేతలు.. రెసిడెన్షి యల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేపట్టిన అక్రమ షెడ్డు ను పూర్తిస్థాయిలో కూల్చకుండ అధికారులు తూతూ మంత్రం గానే కూల్చి వేశారని మున్సిపా లిటీలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కూల్చి వేసే సమయంలో కొందరుబడా నేతల ఒత్తిడితో అధికారులు వెనుతిరిగారని సమాచారం.

## ఉప్పల్ సిఐగా భాస్కర్



**ఉప్పల్ ఆగస్టు 12 (జనంసాక్షి):** రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పోలీస్ స్టేషన్ నూతన (సిఐ) సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా కే. భాస్కర్ ఈరోజు ఉదయం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక పాత్రికేయులు, పలు రాజకీయ పార్టీల నేతలుకి శుభాకాంక్షలు తెలిపారు.

## శాంతియుత వాతావరణంలో

### పండగలు జరుపుకోవాలి

- శామీర్ పేట్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్




**శామీర్ పేట (జనంసాక్షి):** ఏ పండగైన శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని శామీర్ పేట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ సూచించారు. గణేష్ మండపాల నిర్వహకులతో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ మాట్లా డుతూ.. ప్రజల భద్రతే మా ప్రాధాన్యతని, వినాయక చవితి సందర్భ ంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించొద్దని తెలిపారు. వినా యక చవితి అనేది ఒక విశిష్టమైన పండుగని, పండుగ జరుపుకునే సమయంలో ఇతరులకు అసౌకర్యం కలగకుండా శాంతియుత వాతా వరణంలో జరుపుకోవాలని సూచించారు. అలాగే, పర్యావరణ పరిర క్షణ దృష్ట్యా మట్టితో తయారు చేసిన గణపతులను ప్రతిష్టించాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా మండపాలు నిర్మించే సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల విషయంలో భద్రతా చర్యలు తప్పనిసరి పాటించాలని చెప్పారు. పోలీ సుల సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, ఎలాంటి ఇబ్బందులు వ చ్చినా నేరుగా ఇన్‌స్పెక్టర్, 100 నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపా రు. పండుగను సుఖసంతోషాలతో, ప్రశాంత వాతావరణంలో జరుపు కోవడమే అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు దశరథ్, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# సైదాబాద్ బ్రిడ్జి పనుల్లో వేగం పెంచండి


- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్
- స్థానిక ఎమ్మెల్యేతో కలిసి క్షేత్రస్థాయి పర్యటన



**సిటీబ్యూరో, ఆగస్టు 12 :** ఎస్ఆర్‌డీపీ పనుల్లో భాగంగా చంచల్‌గూడ ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ నుంచి సైదాబాద్, ఐఎస్ సదన్ మీదుగా యాదగిరి థియేటర్ వరకు రూ.620 కోట్ల వ్యయంతో జరుగుతున్న 2.58 కిలోమీటర్లలో నాలుగు లేన్ల బైడైరెక్షనల్ స్టీల్ బ్రిడ్జి (ఫ్లైఓవర్) నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ ఆర్‌వీ కర్ణన్.. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బాలాలా, చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్నతో కలిసి నల్లగొండ క్రాస్ రోడ్ నుంచి ఒవైసీ జంక్షన్ వరకు చేపడుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ ప్రాజెక్టును వచ్చే 2026 మార్చిలోగా పూర్తి చేస్తామని సంబంధిత ఇంజనీర్లు.. కమిషనర్, ఎమ్మెల్యేకు వివరించారు. భూసేకరణ పెండిం గ్ సమస్యల్ని టౌన్‌ప్లానింగ్ అధికారులు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు.

అనంతరం కమిషనర్ మలక్‌పేట ఆర్‌యూబీ వద్ద వరద నీటి నిల్వ సమస్యను పరిశీలించారు. దీనికి ప్రత్యామ్నాయ డ్రైనేజ్ మార్గాలను పరిశీలించి ప్రతిపాదనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. అనంతరం డబీర్‌పుర నాలా పనులను పరిశీలించి వర్షాల సమయంలో నాలాలో వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా చూస్తూ నాలా సమీప ప్రాంతాల ప్రజలు వరద ముంపునకు గురికాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మలక్‌పేట డిప్యూటీ కమిషనర్ ఎంకెఐ అలీ, ప్రాజెక్టు ఈఈ గోపాల్ పాల్గొన్నారు.

# రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ పనులకు హైకోర్టు బ్రేక్



**సిటీ బ్యూరో, ఆగస్టు 12 (జనంసాక్షి):** రాజీవ్ రహదారి వెంబడి జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ పనులకు హైకోర్టు తాత్కాలిక బ్రేక్ విధించింది. ఆస్తుల కూల్చివేత, భూ సేకరణ, పరిహారం, రహదారి వెడల్పు విషయంలో న్యాయం కోరుతూ బాధితులు దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించిన హైకోర్టు, ఆరు వారాల పాటు పనులను నిలిపివేయాలని, యథాతథ స్థితి కొనసాగించాలని ప్రభుత్వానికి ఆదేశించింది. 200 ఫీట్ల వెడల్పుతో నిర్మించే ఈ ప్రాజెక్టు వల్ల వందలాది ఆస్తులు ప్రభావితమవుతాయని బాధితులు కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులతో తమకు ఊరట లభించిందని, న్యాయబద్ధమైన వాదనలను కోర్టు గుర్తించిందని రాజీవ్ రహదారి భూ యజమానుల జేఏసీ చైర్మన్ సతీష్ గుప్తా తెలిపారు. ప్రాజెక్టును తాము వ్యతిరేకించడం లేదని, కానీ గత తొమ్మిది నెలలుగా పరిహారం, రోడ్డు వెడల్పు తగ్గింపు వంటి డిమాండ్లతో ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 100 ఫీట్లకు రోడ్డు వెడల్పు తగ్గించకపోతే సహకరించేది లేదని, పారదర్శకంగా పరిహారం అందించాలని బాధితులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా స్థానికులను భయాందోళనకు గురిచేస్తోందని, దీంతో రెంటల్ అగ్రిమెంట్లు తగ్గి, లక్షల రూపాయల ఆదాయ నష్టం జరిగిందని బాధితులు వాపోయారు.

## ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మీ పేరు ఉన్నట్లయితే మున్సిపాలిటీ కార్యాలయంలో సంప్రదించండి

**శంషాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్ రావు**



**రాజేంద్రనగర్,ఆగస్టు12(జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు స్థలము ఉండి ఎల్1 లేదా ఎల్2 జాబితాలో మీ పేరు ఉన్నట్లయితే మున్సిపాలిటీ కార్యాలయంలో సంప్రదించాలని కమిషనర్ సుమన్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ యొక్క స్థలమునకు సంబంధించిన డాక్యుమెంట్, మీ యొక్క ఆధార్ కార్డు, బ్యాంక్ బుక్ మొదలగు పత్రములతో మున్సిపాలిటీలో సంప్రదించాలని కోరారు.

## గణేష్ నిమజ్జనంలో భాగంగా శామీర్ పేట పెద్ద చెరువును పరిశీలించిన డీసీపీ కోటిరెడ్డి



**శామీర్ పేట( జనం సాక్షి) :** గణేష్ నిమజ్జనంలో భాగంగా శామీర్ పేట పెద్ద చెరువును డీసీపీ కోటిరెడ్డి పరిశీలించారు. మంగళ వారం శామీర్ పేట పెద్ద చెరువును ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నిమజ్జన సమయంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు అసౌక ర్యం కలగ కుండా ఉండేలా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. పండుగను శాంతియు త వాతావరణంలో జరుపు కోవాలని, సురక్షి తంగా నిర్వహించేందుకు తగిన సూచనల ను డీసీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప్పల్‌లో వైభవంగా శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాలు

**ఉప్పల్ ఆగస్టు 12 ( జనం సాక్షి):** ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి. హబ్సిగూడ డివిజన్ గణేష్ నగర్‌లో గల రాఘవేంద్ర స్వామి దేవాలయంలో శ్రీశ్రీశ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వీరి ఎవరూ మాట్లాడుతూ ఆ స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొడంగల్‌లో భారీ వర్షాలు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సూచన**

**కొడంగల్, ఆగస్టు 12 (జనంసాక్షి):** రానున్న 72 గంటల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రాకూడదని, ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని కొడంగల్ తహసిల్దార్ బి. విజయ్ కుమార్ సూచించారు. చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండి ప్రమాదాలకు అవకాశం ఉందని హెచ్చరించారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటే ప్రయత్నం చేయరాదని, విద్యుత్ స్తంభాలు, వైర్లను తాకకూడదని, నీరు నిలిచిన విద్యుత్ స్తంభాల సమీపంలో నుండి వెళ్లరాదని ఆయన తెలిపారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని, పాడైన లేదా శిథిలావస్థలో ఉన్న భవనాల సమీపంలో నివాసం ఉండరాదని సూచించారు. వాగులు, వంకలు బ్రిడ్జిలపై నుండి పొంగి పొర్లుతున్న సమయంలో వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని, ప్రజల భద్రత కోసం అన్ని జాగ్రత్తలు పాటించాలని తహసిల్దార్ కోరారు.

## ఘట్కేసర్‌లో మేడ్చల్-ఉప్పల్ పెన్షన్‌దారుల మహాగర్జన సభ

**ఘట్కేసర్, ఆగస్టు 12 (జనంసాక్షి):** మేడ్చల్-ఉప్పల్ నియోజకవర్గాల వికలాంగులు, చేయూత పెన్షన్‌దారుల మహాగర్జన సభ బుధవారం (ఆగస్టు 13) ఘట్కేసర్‌లోని బ్రూక్ బాండ్ స్కూల్ వద్ద, ప్రభుత్వ ఆసుపత్రి లేన్‌లో సాయంత్రం 4 గంటలకు జరగనుంది. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, వీహెచ్‌పీఎస్ తదితర అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఈ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మేనిఫెస్టోతో మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ఆధారంగా కేసు వేస్తామని వీహెచ్‌పీఎస్ సీనియర్ నాయకుడు మొక్క ఉపేందర్ గౌడ్ తెలిపారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. దండోరా కళామండలి జాతీయ అధ్యక్షుడు ఎన్.వై. అశోక్ మాదిగ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించనున్నారు. రెండు నియోజకవర్గాల పరిధిలోని మండలాలు, గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పెన్షన్‌దారులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, వాసుదేవ్ రావు మాదిగ, ముంద్రాతి అరుణ్ మాదిగ, కేశపాగా రాంచందర్ మాదిగ, యం. నరసింహ, పంగ ప్రణయ్ మాదిగ, మొలుగురం నరేందర్ మాదిగ, గడ్డం అంజయ్య, ఇప్పల బాల నరసయ్య తదితర నాయకులు కోరారు.

# పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసినరాఘవేందర్ రెడ్డి**



**దోమ జనంసాక్షి :** దోమ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సర్పణి హనుమయ్య కొన్ని రోజుల క్రితం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకోవడం జరిగింది, అట్టి విషయాన్ని గ్రామ చెందిన, రాఘవేందర్ రెడ్డి కి తెలపడంతో ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేయించడం జరిగింది.ఇదే విషయాన్ని, పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి చెక్కును మంజూరు చేయించడం జరిగింది, బాధితులకు కుటుంబానికి 60,000 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్‌రెడ్డి,శంకర్, పెంటయ్య, వెంకటయ్య, శివరాం, నాసిర్.బాధితుని ఇవ్వడం జరిగింది.

## తాహసిల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం



**కొడంగల్ ,ఆగస్టు 12 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ ఆదేశాల మేరకు కొడంగల్ తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ బి.విజయ్ కుమార్ అన్ని రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అన్ని రాజకీయ పార్టీలు నాయకులు బూత్ ఏజెంట్లను నియమించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ఎలక్షన్ డ్యూటీ తహసిల్దార్ అనిత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.